రైతుల సంక్షేమానికి కృషి..

మల్కారం సహకార సంఘం చైర్మన్ సతీష్

మల్కారం సహకార సంఘం కార్యాలయంలో రైతులకు చెక్కులు పంపిణీ చేస్తున్న చైర్మన్ సతీష్, తదితరులు

శంషాబాద్ రూరల్, ఫిబ్రవరి 20 : రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్నామని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ డైరెక్టర్, మల్కారం సహకార సంఘం చైర్మన్ బుర్కుంట సతీష్ తెలిపారు. మంగళవారం శంషాబాద్ మండలంలోని మల్కారం సహకార సంఘం పరిధిలోని 8 మంది రైతులకు దీర్ఘకాలిక రుణాల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతుల సంక్షేమం కోసం అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రైతులకు అవసరమైన రుణాలు ఇచ్చి ఆదుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు బాల్‌రాజ్‌గౌడ్, రైతులు కృష్ణారెడ్డి, కుమార్‌గౌడ్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

ఘనంగా మాతృభాషా దినోత్సవం

బంజారాహిల్స్, ఫిబ్రవరి 20: జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్‌లో మాతృభాషా దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. చిన్నతనం నుంచే మాతృభాష ప్రాధాన్యతను వివరించడంతోపాటు సాంస్కృతిక వైవిధ్యాన్ని తెలియజెప్పేందుకు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో భాగంగా మాతృభాషలో తమ ప్రతిభను చాటేలా ప్రసంగాలు, నృత్యాలు చేస్తూ పాటలు పాడారు.

ఎక్కడ సమస్య ఉన్నా.. తక్షణమే పరిష్కారం

- ప్రజా సమస్యలపై విస్తృత స్థాయిలో పర్యటన..
- నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు
- అన్ని ప్రాంతాల్లో వీడీసీసీ రోడ్లు, కొత్త డ్రైనేజీ లైన్లు..
- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

బృందావన్ కాలనీలో పర్యటిస్తున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్, తదితరులు

మైలార్‌దేవ్‌పల్లి, ఫిబ్రవరి 20: రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు విస్తృతస్థాయి పర్యటనలు చేపడుతున్నామని స్థానిక ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ అన్నారు. ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులపై సానుకూలంగా స్పందిస్తూ వాటి పరిష్కారానికి చేపట్టాల్సిన ప్రణాళికపై చొరవ తీసుకోవడం జరుగుతుందన్నారు. మంగళవారం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని బృందావన్ కాలనీ, తదితర ప్రాంతాల్లో జీహెచ్ఎంసీ, జల మండలి అధికారులు, సిబ్బందితో పాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా నెలకొన్న డ్రైనేజీ, రోడ్లు, వీధిదీపాలు, మంచినీరు, తదితర సమస్యలపై ఆయన సమీక్షించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు వారిని కలిసి, విన్నపాలను స్వీకరిస్తున్నామన్నారు. ఎక్కడ ఏ సమస్య వచ్చిన కూడా తాను వెంటనే పరిష్కరించడానికి కృషి చేస్తున్నానన్నారు. బీఆర్ఎస్ నాయకులు తమ తమ ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు క్రీయాశీలకంగా ఉండాలని, ప్రజలను కలుస్తూ వారి సమస్యలను తెలుసుకుంటూ తన దృష్టికి తేవాలన్నారు. ఎక్కడ సమస్యలు ఉన్నా బీఆర్ఎస్ నాయకులు స్పందించాలని సూచించారు. ప్రధానంగా డ్రైనేజీ, వీధిదీపాలు, పారిశుధ్యం, విద్యుత్, మంచినీరు తదితర వాటికి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని నీటి ఎద్దడి తలెత్తకుండా జలమండలి అధికారులు ముందుగానే చర్యలు తీసుకోవాలన్నారు. పక్కా ప్రణాళికతో నీటి సమస్యలు ఉత్పన్నం కాకుండా చూడాలన్నారు. సక్రమంగా నీటి సరఫరా జరిగేలా చూడాలన్నారు. ప్రజలు సైతం నీటిని వృథా చేయకుండా సంవృద్ధిగా వాడుకోవాలన్నారు. కాలనీలు, బస్తీలు అనే తేడా లేకుండా అన్ని ప్రాంతాల్లో వీడీసీసీ రోడ్లు, కొత్త డ్రైనేజీ లైన్లు వేయిస్తూ ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నామన్నారు. గతంలో వర్షాకాలంలో పలు ప్రాంతాలు వరద ముంపునకు గురైయ్యేవని .. అయితే ఇప్పుడు ముంపు ప్రాంతాల సంఖ్య బాగా తగ్గిందన్నారు. అన్ని ప్రాంతాల్లో బాక్స్ టైప్ డ్రైన్ పనులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ పనులు పూర్తైతే ఎక్కడ కూడా ముంపు సమస్య తలెత్తదని స్పష్టం చేశారు. అదే విధంగా విద్యుత్ స్తంభాల విషయంపై కూడా తాను త్వరలోనే విద్యుత్ శాఖ అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహించనున్నానన్నారు. కొన్ని ప్రాంతాల్లో ఇంకా పాత కాలం నాటి స్తంభాలు ఉన్నాయని.. వాటి స్థానంలో కొత్తవి వేయించడం జరుగుతుందన్నారు. ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లకు కంచె వేసి ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ పర్యటనలో అధికారులు, సిబ్బంది, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రజల ఫిర్యాదులను స్వీకరించి పరిష్కార చర్యలను వివరిస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

ఫీజ్ రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలి

తాసీల్దార్ కార్యాలయం ఎదుట విద్యార్థుల ఆందోళన

శంషాబాద్ తాసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న ఏబీవీపీ నాయకులు

శంషాబాద్ రూరల్, ఫిబ్రవరి 20 : పెండింగ్‌లో ఉన్న రూ.5,300 కోట్ల ఫీజ్ రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ జిల్లా కార్యదర్శి చాకలి మహేశ్ డిమాండ్ చేశారు. మంగళవారం శంషాబాద్ పట్టణంలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మండల కమిటీ అధ్వర్యంలో తాసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .... రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఇవ్వాల్సిన రూ.5300 కోట్ల ఫీజ్ రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాలయాల భూములను లాక్కోవడం ఎంత వరకు సమంజసమని విమర్శించారు. గతంలో విద్యార్థులకు అండగా ఉంటామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మాటనిలబెట్టుకోవాలని సూచించారు. ఫీజ్ రీయింబర్స్‌మెంట్ విడుదల చేసేవరకు నిత్యం వివిధ రకాలుగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు మణికంఠ, మహేశ్, ప్రదీప్, చరణ్, భార్గవ్, చందు, సురేశ్, శివ, శ్రీకాంత్‌తో పాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

నేతలు ప్రజా సేవకులుగా పనిచేయాలి

ఫోరం ఫర్ డెమోక్రసీ అండ్ గ్లోబల్ పీస్ సమావేశంలో వక్తలు

ఖైరతాబాద్, ఫిబ్రవరి 20 : ప్రజల చేత రాజ్యాంగ బద్ధంగా ఎన్నుకోబడిన నేతలు, ప్రజాప్రతినిధులు ప్రజా సేవకులుగా పనిచేయాలని వక్తలు అభిప్రాయపడ్డారు. ఫోరం ఫర్ డెమోక్రసీ అండ్ గ్లోబల్ పీస్ ఆధ్వర్యంలో మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆ సంస్థ ప్రతినిధి అనంతుల శ్యామ్ మోహన్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం వచ్చి 70 సంవత్సరాల కాలంలో రాజకీయ పరిస్థితులు పూర్తిగా మారిపోయాయన్నారు. అధికార పక్షం సమన్వయంతో వ్యవహరించాలని, ప్రతిపక్షం బాధ్యతగా ఉండాలన్నారు. నేటి రాజకీయాల్లో నేతలు వాడే భాష జుగుప్సాకరంగా ఉంటుందన్నారు. ఎన్నికల సమయంలో సమస్య జటిలంగా మారుతున్నదని, తప్పుడు ప్రచారాలు, వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారన్నారు. ప్రస్తుతం రాజకీయ నాయకులు వాడేభాష నేడు సమాజం అనుసరిస్తున్నదన్నారు. ఓటర్లను ఆకర్షించేందుకు బహుమతులు, డబ్బులను అందజేస్తున్నారని, ఓటర్లు వీధుల్లోకి వచ్చి ఓటు వేయడానికి డబ్బులు డిమాండ్ చేయడం బాధాకరమైన విషయమన్నారు. వీటి నివారణకు తమ సంస్థ ఆధ్వర్యంలో సమగ్రమైన నైతిక ప్రవర్తనా నియమావళిని రూపొందించిందన్నారు. ఈ సమావేశంలో సంస్థ ఉపాధ్యక్షుడు కమలాకర్ రావు బండారి, కార్యదర్శి శ్రవణ్ కుమార్, సభ్యులు కెప్టెన్ పాండురంగా రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి చర్యలు

ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్

ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్‌ను సన్మానిస్తున్న కేబిదొడ్డి గ్రామస్తులు

శంషాబాద్ రూరల్, ఫిబ్రవరి 20 : శంషాబాద్ మండలంలోని గ్రామాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ అన్నారు. మంగళవారం మండలంలోని సుల్తాన్‌పల్లి గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామం కేబిదొడ్డిలో సీసీరోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీల నిర్మాణానికి రూ.15లక్షలు కేటాయించాలని కోరుతూ గ్రామస్తులు ఎమ్మెల్యేను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. శంషాబాద్ మండలంలోని గ్రామాల అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఇప్పటికే కోట్ల రూపాయలు కేటాయించి అభివృద్ధిపనులు చేపట్టామని వివరించారు. గ్రామాల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామస్తులు ఎమ్మెల్యేను సన్మానించారు. కార్యక్రమంలో శంషాబాద్ ఎంపీపీ జయమ్మ, మండల పార్టీ అధ్యక్షుడు చంద్రారెడ్డి, సుల్తాన్‌పల్లి మాజీ సర్పంచ్ దండు ఇస్తారి, గ్రామస్తులు మల్లికార్జున్, నసిరొద్దీన్, గోపాల్, చంద్రశేఖర్, కుమార్, అచ్చిత్, నవీన్, లక్ష్మయ్య, బుచ్చయ్య, శ్రీకాంత్, పాపమ్మ, సుగుణమ్మ, మైసమ్మతో పాటు పలువురు పాల్గొన్నారు.

డిస్కౌంట్ పేరుతో బేరాలు..

దృష్టి మళ్లించి పట్టు చీరలతో ఉడాయింపు

బంజారాహిల్స్, ఫిబ్రవరి 20: సేల్స్‌మన్‌ను దృష్టి మళ్లించి.. ఖరీదైన పట్టుచీరలతో ఉడాయించిన మహిళలపై బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో చీటింగ్ కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. బంజారాహిల్స్ రోడ్ నం. 10లోని ముగ్దా షోరూమ్‌లోకి ఈ నెల 18న సాయంత్రం కొంత మంది గుర్తు తెలియని మహిళలు షాపింగ్ కోసం వచ్చారు. పెళ్లి కూతురు కోసం చీరలు కావాలంటూ కాసేపు వెతికి.. ఒక చీరను సెలెక్ట్ చేశారు. బిల్ కౌంటర్ వద్దకు ఒకరు వెళ్లి.. తమకు 15 శాతం డిస్కౌంట్ కావాలని అడిగారు. 10 శాతం మాత్రమే డిస్కౌంట్ ఇవ్వగలమని సేల్స్‌మన్ చెప్పడంతో.. తమకు చీర అక్కరలేదంటూ వచ్చిన వారంతా బయటకు వెళ్లిపోయారు. దీంతో ఆ చీరను వెనక్కి తీసుకొచ్చిన సేల్స్‌మన్ టేబుల్‌పై చూడగా.. మూడు ఖరీదైన పట్టుచీరలు కనిపించలేదు. దీంతో షాపులోని సీసీ ఫుటేజీని పరిశీలించగా.. వచ్చినవారిలో ఒక మహిళ మూడు చీరలను తీసుకుని షాపులో నుంచి ఉడాయిస్తున్న దృశ్యం కనిపించింది. ఖరీదైన పట్టుచీరలు తస్కరించిన ముఠాపై చర్యలు తీసుకోవాలని కోరుతూ స్టోర్ మేనేజర్ సత్యచంద్ర మంగళవారం బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

విద్యార్థినికి వేధింపులు.. ఆటోడ్రైవర్‌పై కేసు

వెంగళరావునగర్, ఫిబ్రవరి 20 : విద్యార్థినిని వెంబడిస్తూ లైంగిక వేధింపులకు గురిచేస్తున్న ఓ ఆటోడ్రైవర్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. మధురానగర్ పోలీసుల కథనం ప్రకారం.. కార్మికనగర్‌కు చెందిన ఆటోడ్రైవర్ యూనుస్ ఓ బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడు. రోజూ ఉదయాన్నే పాఠశాలకు వెళ్లేటప్పుడు విద్యార్థినిని ఆటోతో వెంబడిస్తూ వెకిలి మాటలతో వేధింపులకు గురిచేస్తున్నాడు. దీంతో బాలిక ఇంట్లో చెప్పడంతో బాధితురాలి తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు పోక్సో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పార్శీ వీరుల క్రికెట్ ప్రస్థానం..

శ్రీకరణ్ బీచరాజు డాక్యుమెంటరీపై అభినందనలు వెల్లువ..

జూబ్లీహిల్స్, ఫిబ్రవరి20: క్రికెట్ పట్ల పార్శీలకు ఉన్న అంకితభావం.. పార్శీ వీరుల క్రికెట్ ప్రస్థానంపై నగరానికి చెందిన శ్రీకరణ్ బీచరాజు దర్శకత్వంలో రూపొందిన డాక్యుమెంటరీపై అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ముంబైలోని జేవియర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కమ్యునికేషన్స్ సౌజన్యంతో రూపొందించిన 'ఫోర్ ఆన్ ఎలెవెన్' (ది ఫేడింగ్ గ్లోరీ ఆఫ్ పార్శీ) డాక్యుమెంటరీని ఆదివారం నగరంలోని అన్నపూర్ణ స్టూడియోలో ప్రదర్శించారు. అలనాటి క్రికెట్‌లో ప్రసిద్ధి పొందిన పార్శీ క్రికెటర్లు ఫరూఖ్ ఇంజినీర్, నారీ కాంట్రాక్టర్, పాలీ ఉమ్రిగర్, రూసీ సూర్తిల క్రికెట్ స్ఫూర్తి.. అప్పట్లోనే మహిళా క్రికెట్‌లో పేరుతెచ్చుకున్న పార్శీ మహిళా క్రికెటర్ దయానా ఎడుల్జీ నేటి తరానికి ఆదర్శమని ఈ డాక్యుమెంటరీని వీక్షించిన ప్రముఖులు దాసోజ్ శ్రవణ్, కర్నె ప్రభాకర్, మద్దిపాటి శ్రీనివాస్, క్రికెట్ వ్యాఖ్యాత వెంకటేశ్, తదితరులు పేర్కొన్నారు. ముంబై పార్శీ జింఖానా క్లబ్ వైస్ ప్రెసిడెంట్ కొడా డాడ్ ఇంటర్వ్యూతో పాటు నాటి ప్రముఖ దిగ్గజ క్రికెటర్ల ఇంటర్వ్యూలతో సంహిత స్టోరీ టెల్లర్స్ బ్యానర్‌పై శ్రీకరణ్ నిర్మించిన ఈ డాక్యుమెంటరీకి నిర్వాన్ ఆత్రేయ, కరీనా డల్మార్‌లు సంగీతం అందించగా రాహుల్ అల్లం శబ్ద సహకారాన్ని అందించారు.

వేడుకగా ఇరానియన్ సాంస్కృతిక మహోత్సవం

ఖైరతాబాద్, ఫిబ్రవరి 20 : భారత్, ఇరాన్‌ల మధ్య సాంస్కృతిక మార్పిడి, మహిళా సాధికారిత, ఇరు దేశాల సంబంధాలను బలోపేతం చేయడమే లక్ష్యంగా మంగళవారం సోమాజిగూడలోని ది పార్క్ హోటల్‌లో ఇరానియన్ సాంస్కృతి మహోత్సవాలను ఏర్పాటు చేశారు. ఈ మహోత్సవాలను ఇరానియన్ దౌత్యవేత్తలు షాహ్రోఖి, ఫరీరోద్దీన్, తొమ్మిదవ నిజాం రౌనక్ యార్ ఖాన్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సూఫీ సంగీత ప్రదర్శన, ఫ్యాషన్ షో ఆకట్టుకున్నది. ఈ కార్యక్రమంలో కొరియా కాన్సుల్ జుల్కెకర్, చైనా ఎంబసీ సాంస్కృతిక రాయబారి యాంగ్ యుహువా పాల్గొన్నారు.

ఆస్తిపన్ను వసూలులో అధికారుల నిర్లక్ష్యం

మైలార్‌దేవ్‌పల్లి, ఫిబ్రవరి 20: ఆస్తిపన్ను వసూలులో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో బల్దియాకు రావాల్సిన కోట్లాది రూపాయలు పక్కదారి పడుతున్నాయని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. రెండవ రోజు జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశాలు జరిగాయి. ఈ సందర్భంగా కార్పొరేటర్ .. డివిజన్ పరిధిలో ఆస్తిపన్ను వసూలు, నిర్లక్ష్యం, అధికారుల అలసత్వం, తదితర వాటిపై లేవనెత్తారు. ఆయన మాట్లాడుతూ.. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కాటేదాన్, గణేశ్‌నగర్, టాటానగర్, గగన్‌పహాడ్, బాబుల్‌రెడ్డినగర్, దుర్గానగర్, తదితర ప్రాంతాల్లో అనేక పరిశ్రమలు నెలకొని ఉన్నాయన్నారు. ఈ పరిశ్రమల్లో ఆస్తిపన్ను వసూలులో అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. వసూలు చేయాల్సిన దానికంటే చాలా శాతం తక్కువ పన్నులు వసూలు చేస్తూ చేతులు దులుపుకుంటున్నారన్నారు. అక్రమాలకు పాల్పడుతూ పరిశ్రమ నిర్వాహకులతో కుమ్మకై బల్దియాకు రావాల్సిన కోట్లాది రూపాయలను పక్కదారి పట్టిస్తున్నారన్నారు. ఈ విషయంలో ఉన్నతాధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటూ అక్రమాలకు పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన కౌన్సిల్ సమావేశంలో కోరారు.

కులగణన చేసేంతవరకు ఉద్యమించాలి..

సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్‌పాషా

హిమాయత్‌నగర్, ఫిబ్రవరి 20: కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా కులగణనను చేసేంత వరకు ఉద్యమించాలని అఖిల భారత దళిత హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు రామ్మూర్తి, జాతీయ ప్రధాన కార్యదర్శి వీఎస్ నిర్మల్, సీపీఐ జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్‌పాషా ప్రజలకు పిలుపు నిచ్చారు. మంగళవారం హిమాయత్ నగర్‌లో జాతీయ సమితి సమావేశాలు జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పాలనలో పెట్టుబడిదారుల ఆస్తులు పెరిగాయే తప్ప.. పేదలు ఏమాత్రం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. దేశవ్యాప్తంగా ప్రైవేట్ రంగాల్లో రిజర్వేషన్లను అమలుచేస్తే వెనకబడిన వర్గాలకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 77 దాటినా దళితులకు న్యాయం జరగడం లేదని, ప్రజల కోసం పని చేయాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని ఆరోపించారు. ప్రజల స్థితిగతులను మార్చి వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు కులగణన చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో డీహెచ్‌పీఎస్ నాయకులు ఏసురత్నం, బందెల నరసయ్య, మారుపాక అనిల్‌కుమార్, లక్ష్మణ్, ఆరుట్ల రాజ్‌కుమార్, రాజారత్నం, సహదేవ్, లక్ష్మీపతి పాల్గొన్నారు.

రాజేంద్రనగర్ ఆర్డీవోగా వెంకట్‌రెడ్డి

బండ్లగూడ, ఫిబ్రవరి 20 : రాజేంద్రనగర్ రెవెన్యూ డివిజన్ అధికారి(ఆర్‌డీఓ)గా వెంకట్‌రెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలోని ప్రభుత్వ భూముల పరిరక్షణకు చర్యలు తీసుకుంటామన్నారు. ఎక్కడ ప్రభుత్వ స్థలాలు కబ్జాలకు గురైనా తమ దృష్టికి తీసుకువస్తే.. వెంటనే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని స్థలాన్ని కాపాడుతామన్నారు.

అక్రమ నిర్మాణాల కూల్చివేత

బండ్లగూడ,ఫిబ్రవరి 20 : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వెలసిన అక్రమ నిర్మాణాలను కమిషనర్ శరత్ చంద్ర, టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి మంగళవారం కూల్చి వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సికిందర్ గూడ సర్వే నంబర్ 14,15,16 తదితర నంబర్లలో వెలసిన అక్రమ నిర్మాణాలను తొలగించాలని ఫిర్యాదులు రావడంతో కూల్చివేతలు చేపట్టినట్లు ఆయన తెలిపారు.ఇదిలా ఉంటే ఆ స్థలం తమదేనని.. తమకు ఎలాంటి నోటీసులు జారీ చేయకుండా కూల్చివేయడం బాధాకరమని బాధితులు అన్నారు... వారు మాట్లాడుతూ.. తాము నిర్మించుకున్న నిర్మాణాలను కూల్చి వేయడంతో అధికారులపై ఫిర్యాదు చేస్తామన్నారు.

బస్సు కోసం నిరీక్షణ..

తుక్కుగూడలోని పలు కంపెనీలలో పని చేసే మహిళలు దినమంతా రోడ్డు పైనే బస్సు కోసం నిరీక్షిస్తున్నారు.. ఫ్రీ బస్సు రాదాయే.. వచ్చినా ఆగదాయే అంటూ నిత్యం బస్సు కోసం పడిగాపులుకాస్తూనే ఉన్నారు. ఎక్కువ జీతం ఉన్న వాళ్లు ప్రైవేటు వాహనంలో వెళ్తుండగా.. తక్కువ జీతంవాళ్లు వాహనాల్లో వెళ్లలేక నిత్యం బస్సు కోసం నిరీక్షిస్తున్నారు. ఉదయం 8 గంటల ఉద్యోగానికి రోడ్డుపైన నిలబడితే.. మరో నాల్గు గంటలకు పైగా రోడ్డుపై ఉండాల్సి వస్తుందని పలువురు మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

– వ్యవసాయ యూనివర్సిటీ, ఫిబ్రవరి 20

పది విద్యార్థులకు పదును..!

- నిరంతర పరీక్షలు.. వెనకబడ్డ విద్యార్థుల గుర్తింపు..
- ప్రతిరోజు స్పెషల్ రివిజన్ క్లాసులు..
- ఉత్తమ ఫలితాలే లక్ష్యంగా చర్యలు..

శ్రీరాంనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్పెషల్ రివిజన్ క్లాసులో పదో తరగతి విద్యార్థులు

జూబ్లీహిల్స్, ఫిబ్రవరి 20: పదో తరగతి విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేసేందుకు విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ ఫలితాలే లక్ష్యంగా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. మార్చి 18 నుంచి 31 వరకు జరగనున్న పబ్లిక్ ఎగ్జామినేషన్స్‌కు విద్యార్థులను సన్నద్ధం చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే స్పెషల్ రివిజన్ క్లాసులు నిర్వహిస్తున్న అధికారులు.. వెనకబడ్డ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తున్నారు. నిరంతర పరీక్షలతో వెనకబడ్డ విద్యార్థులను గుర్తించడంతోపాటు పరీక్షలపై అపోహలను తొలగించి.. వారిని పరీక్షలకు సిద్ధం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. హైదరాబాద్ జిల్లాలో ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ ఉత్తీర్ణత సాధించేందుకు పదో తరగతి విద్యార్థులకు ఆదివారంతో పాటు ప్రతిరోజు రెండు గంటలు అదనంగా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. ఎస్ఎస్‌సీ పబ్లిక్ ఎగ్జామినేషన్స్‌కు విద్యార్థులను సంసిద్ధం చేసేందుకు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక తరగతులు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి ఉత్తీర్ణతను మరింత మెరుగుపరిచేందుకు ప్రతిరోజు ఉదయం పాఠశాల ప్రారంభానికి ముందు, సాయంత్రం పాఠశాల వేళలు ముగిసిన తరువాత అదనంగా ఒక గంటసేపు విద్యార్థులకు పునశ్చరణ తరగతులు నిర్వహిస్తున్నామని అధికారులు తెలిపారు. ఇప్పటికే సిలబస్ పూర్తిచేసి మోడల్ పరీక్షలు నిర్వహిస్తున్న అధికారులు.. మార్చి 1 నుంచి నిర్వహించనున్న ప్రీ ఫైనల్ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేస్తున్నారు. తాజాగా నిర్వహిస్తున్న పరీక్షల్లో తక్కువ మార్కులు వచ్చిన వారిని గుర్తించనున్నారు. పరీక్షల్లో వెనకబడ్డ విద్యార్థులపై మరింత శ్రద్ధ పెట్టి ప్రత్యేక తరగతులతో విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేస్తున్నామని ఉపాధ్యాయులు తెలిపారు.

సినీ సామాజికవేత్త విజయ్‌వర్మకి విశ్వగురు సేవా పురస్కారం..

జూబ్లీహిల్స్,ఫిబ్రవరి20: సినీ నిర్మాతగా దర్శకునిగా వివిధ సామాజిక కార్యక్రమాలతో దేశ, రాష్ట్ర స్థాయిలో ఎన్నో ప్రశంసలు పొందిన విజయ్‌వర్మ పాకలపాటికి మరో అత్యున్నత పురస్కారం లభించింది. ప్రతిష్టాత్మక విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ సంస్థ గ్రామ స్థాయి నుంచి ఉభయ తెలుగు రాష్ట్రాల్లో తనవంతు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న విజయ్‌వర్మ పాకలపాటిని విశ్వగురు సేవా పురస్కారంతో సత్కరించింది. మంగళవారం నగరంలోని బేగంపేట్ టూరిజం ప్లాజాలో జరిగిన ఒక కార్యక్రమంలో హైకోర్టు జడ్జి వేణుగోపాల్ ఈ పురస్కారాన్ని అందించి ఆయనను అభినందించారు. సంస్థ వ్యవస్థాపకులు సత్యవోలు రాంబాబు, రిటైర్డ్ ఐఏఎస్ లక్ష్మీకాంత్, విజయ్‌వర్మ అందిస్తున్న సేవలను కొనియాడారు. అవార్డు గ్రహీత విజయ్ వర్మ మాట్లాడుతూ .. సినీ నటులు బ్రహ్మానందం, ఆదిత్య ఓం, నారీసేవ వ్యవస్థాప కురాలు లతా బోట్ల, రోటరీ సంస్థ, షిరిడీ సాయి సంస్థాన్, యూఎస్ఏ, రోటేరియన్ సురేన్ వంటి పలువురు ప్రముఖుల సహకారంతో కొన్ని కార్యక్రమాలు చేయగలి గానని.. భవిష్యత్‌లో దేశ, అంతర్జాతీయ సేవా సంస్థల సహకారంతో గ్రామీణ ప్రాంతాల్లో మరిన్ని సేవలు విస్తరించనున్నట్లు తెలిపారు.

సమన్వయంతో సమస్యలు పరిష్కరించుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ డీజీపీ స్వర్ణజిత్ సేన్

ఖైరతాబాద్, ఫిబ్రవరి 20 : క్రైస్తవులు